ఎమ్మెల్యే కృష్ణారావుకే మా మద్దతు..

బీఆర్ఎస్‌లో చేరిన రెడ్డి కుటుంబీకులు

ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతు పలుకుతూ బీఆర్ఎస్‌లో చేరిన 200 మంది రెడ్డి కుటుంబీకులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 31: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన పలువురు రెడ్డి కుటుంబీకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన నెల్లూరు శ్రీనివాస్‌రెడ్డి, సుజిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో 200 మంది రెడ్డి కుటుంబీకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావుకు మద్దతు పలుకుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజలందరికీ సమప్రాధాన్యతనిస్తూ.. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన కృష్ణారావు గెలుపు కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా కృష్ణారావుకు హ్యాట్రిక్ విజయాన్ని అందించేందుకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, అల్లం జోజిరెడ్డి, రాయపురెడ్డి, రాజారెడ్డి, కార్తిక్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, లక్ష్మీరెడ్డి, సురేందర్ రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులున్నారు.

పదేండ్ల ప్రగతిని చూసి ఓటెయ్యండి

ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతుగా కార్పొరేటర్లు, బీఆర్ఎస్‌నేతల ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో ఇంటింటికి ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ పాలనలో పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరుతూ కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేశ్‌రెడ్డి, కట్టా నరసింగరావు, రాజేశ్ రాయ్, మహిళా నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

● ప్రగతికి పట్టం కట్టండి ..

కేపీహెచ్‌బీ కాలనీలో ఎమ్మెల్యే కృష్ణారావు కృషి ఫలితంగా ఆదర్శవంతంగా అభివృద్ధి సాధించిందని.. ఎన్నికల్లో ప్రగతికి పట్టంకట్టి కృష్ణారావును గెలిపించాలని కార్పొరేటర్ శిరీషాబాబూరావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, వెంకటేశ్ చౌదరి, నాగరాజు, గోనె శ్రీనివాస్, పవన్, పాతూరి గోపి, అనితాశ్రీపాల్, అరుణాశెట్టి, బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

● మూడోసారి గెలిపించుకుందాం..

కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన కృష్ణారావును ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకోవాలని కార్పొరేటర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని దేవీనగర్, కేరళ బస్తీ, గాయత్రీనగర్ కాలనీలలో ఎమ్మెల్యే కృష్ణారావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు తదితరులున్నారు.

● బేగంపేట్ డివిజన్ అభివృద్ధికి కృష్ణన్న ఎంతో పాటు పడ్డారు

బేగంపేట్ అక్టోబర్ 31: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాదవరం కృష్ణన్న బేగంపేట్ డివిజన్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి తొంబై శాతం అభివృద్ధి చేసి ప్రజల మెప్పు పొందారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాదవరం కృష్ణారావు అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని బేగంపేట్ కార్పొరేటర్ టి మహేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం బేగంపేట్‌లోని ప్రకాశ్‌నగర్ బస్తీలలో ఆమె స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మాదవరంకు మద్ధతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి. సురేశ్‌యాదవ్, నరేశ్, సీ. సత్యనారాయణ, తాళ్ల రాజయ్య, పేపర్ శ్రీనుతో పాటు మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీ మెరుగైన వైద్యసేవలందించాలి

హస్మత్‌పేట యూపీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో రాంకుమార్

బాలానగర్, అక్టోబర్ 31 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తప్పనిసరిగా మెరుగైన వైద్య సేవలందించాలని కూకట్‌పల్లి జోన్ డీఎంఅండ్‌హెచ్‌వో రాంకుమార్ అన్నారు. మంగళవారం హస్మత్‌పేటలోని యూపీహెచ్‌సీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ పనితీరు ఎలా ఉంది. సరైన విధంగా వైద్య సేవలు అందిస్తున్నారా..? లేదా అని పలువురిని అడిగి తెలుసుకున్నారు. యూపీహెచ్‌సీ వైద్యసిబ్బంది, వైద్యులు ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. రోగులకు సరైన మందులు ఇవ్వాలని, గర్భిణులకు సరైన వైద్య సేవలందించడంతో పాటు మందులు అందజేయాలని సూచించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

సర్దార్ పటేల్‌నగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలతో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, కృష్ణారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 31 : దేశానికి, తెలంగాణకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలు మరువలేనివని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ సర్దార్ పటేల్‌నగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నేతలున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు, బీఆర్ఎస్ నేతలు



కూకట్‌పల్లి దేవీనగర్, కేరళ బస్తీలలో కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

అత్యధిక మెజారిటీ పక్కా ..

బాలానగర్, అక్టోబర్ 31 : కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు పక్కా అని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట దుబాయ్‌గేట్ ప్రాంతంలో పాదయాత్ర చేసి ఇంటింటికి వెళ్ళి ముఖ్యమంత్రి కేసీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు చేసిన అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, కర్రె లావణ్య, ఇర్ఫాన్, హరినాథ్, లలిత, బుర్రి యాదగిరి, కనకరాజ్, మట్టి శ్రీను, పోచయ్య, జహంగీర్ మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బాలానగర్‌లో..



హస్మత్‌పేటలో ప్రచారంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



అవంతినగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. మంగళవారం రాజుకాలనీ, సీబీఆర్‌నగర్‌లలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఫతేనగర్‌లో..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ముచ్చటగా మూడోసారి గెలిపించుకుని హ్యాట్రిక్ సాదించుకుందామని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనకాలనీ రోడ్ నంబర్1, 2, 3, 4, 5లలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కంచి భిక్షపతి, తిరుపతి, సుదర్శన్‌రెడ్డి, కరుణాకర్, శశి, పాండు, రామస్వామి, సముద్రాల శ్రీకాంత్, మెగుడంపల్లి కిరణ్‌కుమార్, సురేందర్‌నాయుడు, గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

● మాధవరం కృష్ణారావు విజయం ఖాయం

మూసాపేట, అక్టోబర్31: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విజయం ఖాయమని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. డివిజన్ నాయకులతో కలసి కృష్ణారావు గెలుపు కోసం మంగళవారం డివిజన్ పరిధి అవంతినగర్, అవంతినగర్ ఈస్ట్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉదయ్, రవీందర్, సత్యనారయణ, మోహన్‌రెడ్డి, రుద్రగౌడ్, చక్రపాణి, వినోద్, వెంకటేశ్వరరెడ్డి, విష్ణు, వెంకటేశ్వరావు, యాదగిరి, శేఖర్, జైపాల్, శశి, ధర్మయ్య, రాజ్‌కుమార్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బేగంపేట్ ప్రకాశ్‌నగర్ బస్తీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి